నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 04 | శుక్రవారం, 05 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## ఎత్తిపోతలపై ఏరియల్ సర్వే..

### మక్తల్‌లో సీఎం రేవంత్ పర్యటన

- కొడంగల్ ఎత్తిపోతల పథకంపై సమీక్ష
- బీమా, కృష్ణా నదులపై ప్రతిపాదిత బ్యారేజీలపై ఆరా
- ఏరియల్ సర్వే ద్వారా ప్రాజెక్ట్ లు పరిశీలన



వాస్తవ తెలంగాణ రెండు రోజుల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పర్యటన కోసం సిఎం రేవంత్ రెడ్డి బెంగళూరు నుంచి హెలికాప్టర్ లో మక్తల్ కు చేరుకున్నారు.. కాగా, ఈ పర్యటనలో మక్తల్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల పథకం (ఎంఎన్‌కేఎల్‌ఐఎస్), భీమా, కృష్ణా నదులపై ప్రతిపాదిత బ్యారేజీల పనుల పురోగతిని వివరించనున్నారు అధికారులు. అలాగే మక్తల్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించనున్నారు. ఇక కోయిల్‌సాగర్ ప్రాజెక్టు, కృష్ణాభీమా నదులపై ప్రతిపాదిత బ్యారేజీలు, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డ్యామ్ ప్రాంతాన్ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించనున్నారు రేవంత్ రెడ్డి.. సాయంత్రం 4.55 గంటల నుంచి 5.30 గంటల వరకు గూడెందొడ్డి రిజర్వాయర్, జేపీఎన్‌ఎల్‌ఐఎస్ స్టేజ్ 1 పంప్‌హౌస్‌ను వీక్షించనున్నారు. సాయంత్రం 6.45 గంటల నుంచి రాత్రి 8.45 గంటల వరకు సోమశిలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.. రాత్రి సోమశిలలోనే బస చేసి, రేపు రెండో రోజు పర్యటనను కొనసాగించనున్నారు ముఖ్యమంత్రి.



## ఎస్పీ బాలు జయంతి

### 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడిన బాలు

### గాన గంధర్వుడికి సీఎం చంద్రబాబు నివాళి

"ఆయన మధురమైన గొంతు కోట్ల మంది హృదయాలను గెలుచుకుంది. సంగీత ప్రపంచానికి ఆయనో అభిషేకం లాంటివారు. ఈ విశ్వంలో తెలుగు భాష ఉన్నంత కాలం ఆయన జీవించే ఉంటారు" అంటూ దిగ్గజ గాయకుడు, పద్మవిభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతిని పురస్కరించుకుని సీఎం ఆయనకు హృదయపూర్వక నివాళులర్పించారు. బాలు మన మధ్య భౌతికంగా లేకపోయినప్పటికీ..ఆయన పాడిన వేలాది పాటలు నిరంతరం ప్రజల గుండెల్లో మారుమోగుతూనే ఉంటాయని ఎక్స్ వేదికగా భావోద్వేగ సందేశాన్ని పోస్ట్ చేశారు.

## తెలంగాణ రైతులపై బీజేపీ వివక్ష



- ధాన్యం ఉత్పత్తి పెరుగుతుంటే
- సేకరణ లక్ష్యాన్ని కుదిస్తారా
- ఇది తీరని అన్యాయం
- కేంద్రంపై మంత్రి పొన్నం ఘాటు విమర్శ
- తుమ్మిడిహట్టి బ్యారేజి నిర్మాణానికి మహారాష్ట్ర సీఎంను
- ఒప్పించాలంటూ రాష్ట్ర నేతలకు సవాల్

వాస్తవ తెలంగాణ

## పెరిగిన భూముల ధరలు

3

## తెలంగాణ రైజింగ్--2047 విజన్ భేష్

3



## రేవంత్ బావమరిది ₹15 కోట్ల స్కామ్

### డైవర్ట్ చేసేందుకే బాల్క సుమన్ అరెస్ట్

3

చంచల్ గూడ జైలులో బాల్క సుమన్‌తో కేటీఆర్ ములాఖత్

సింగరేణిలో స్కామ్ జరుగుతున్నా కేంద్రం ఏం చేస్తున్నదని నిలదీత

బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేస్తే పోరాటం ఆపబోమని స్పష్టత

సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును లేనిది ఉన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. వివాదస్పద వ్యాఖ్యాల కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ములాఖత్‌లో కలిశారు. కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి కూడా బాల్క సుమన్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు. జైల్లో ఉన్న సుమన్‌కు పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు.

మేఘం కురిసెను..



## వేసవికి.. బై బై!

### వర్ష రుతువు వచ్చేసింది

6

కేరళను తాకిన నైరుతి.. గత రాత్రి నుంచి కేరళం, తమిళనాడులో వానలు

నేటి నుంచి తెలంగాణలో తొలకరి జల్లులు..వరుసగా మూడు రోజుల పాటు వానలుంటాయి

ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణం.. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరిలో వర్షాలు



ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో రెండు రోజుల పాటు వేడిగాలులు

నైరుతి రుతుపవనాలు కేరళంను తాకాయి. దీని ప్రభావంతో కర్నాటక, తమిళనాడులోని పలు ప్రాంతాల్లో గత రాత్రి నుంచి మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఏపీలో కూడా గురువారం నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పేర్కొంది. నైరుతి రుతుపవనాలు కేరళంను తాకడంతో రుతుపవనాల వేగం, తీవ్రత కారణంగా పొరుగు రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలోనూ భారీ మేఘాలు కమ్ముకుంటున్నాయి. దీంతో గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు.. ప్రస్తుతం అరేబియా సముద్రం, లక్షద్వీప్, బంగాళాఖాతం అంతటా ఈ రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయని వాతావరణ అధికారులు వెల్లడించారు.

# నాగారం లో మహిళల కోసం అత్యవసరంగా ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వినతి

## -టీఆర్పి నాయకులు గంద్ర కమలాకర్..

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డిబిజన్ అభివృద్ధి చెందుతోందని, జనాభా పెరుగుతోందని, కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని చెబుతున్నారు. కానీ మహిళలకు అవసరమైన కనీస సౌకర్యమైన ప్రజా మరుగుదొడ్లు ఎక్కడ ఉన్నాయి?

2. నేను స్కూల్ పనుల కోసం, షాపింగ్ కోసం లేదా ఏదైనా అవసరంతో బయటకు వెళ్లినప్పుడు అకస్మాత్తుగా మరుగుదొడ్డి అవసరం వస్తే ఎక్కడికి వెళ్లాలి?

3. మా అమ్మ, అక్కలు, మహిళా కార్మికులు, వృద్ధ మహిళలు, చిన్నారులు ఇలాంటి పరిస్థితుల్లో ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో ఎప్పుడైనా అధికారులు ఆలోచించారా?

4. రోజంతా కష్టపడి పనిచేసే మహిళా కార్మికులు తమ అవసరాలను అణచుకుని ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు. చాలామంది మహిళలు ఇబ్బంది పడుతూ కూడా బయటకు చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు.

5. మహిళల గౌరవం గురించి సభల్లో మాట్లాడటం గొప్ప కాదు. మహిళలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడమే నిజమైన గౌరవం.

6. నాగారం వంటి పెద్ద నివాస ప్రాంతంలో మహిళల కోసం సరైన ప్రజా మరుగుదొడ్లు లేకపోవడం చాలా బాధాకరం.

7. ఒక మహిళగా మీరు ఈ సమస్య తీవ్రతను ఖచ్చితంగా అర్థం చేసుకోగలరని నేను నమ్ముతున్నాను.

8. "స్వచ్ఛ భారత్" అంటున్నాం. "మహిళా సాధికారత" అంటున్నాం , కానీ మహిళలకు అవసరమైన మరుగుదొడ్డి కూడా అందుబాటులో లేకపోతే ఆ నినాదాలకు అర్థం ఏమిటి?"

9. నాగారం ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, బస్ స్టాప్లు, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రదేశాల్లో వెంటనే ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అని టీ అర్ పి నాయకులు గంద్ర కమలాకర్ అన్నారు.



# భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం..-ముఖ్య అతిథిగా ముప్ప రామారావు..





**మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పద్మశాలి టౌన్‌షిప్ వాకర్స్ పార్క్‌లో ఈరోజు 15 రోజుల పాటు నిర్మాణ పనులను నిలిపివేయాలన్న నిర్ణయానికి సంబంధించి భవన నిర్మాణ కార్మికుల సంఘం గురువారం ఒక సమావేశం నిర్వహించింది. బిల్డర్స్ యూనియన్ పనులను నిలిపివేయాలని నిర్ణయించినందున, జిల్లా నాయకులు ముప్పారామారావు ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్మాణ కార్యకలాపాలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేందుకు వీలుగా భవన నిర్మాణ కార్మికుల సంఘం, సెంటరింగ్ కార్మికుల సంఘం కలిసి కూర్చుని చర్చలు జరిపి, ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు.


# ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రైవ్‌లో ప్రజలు చురుకుగా పాల్గొనాలి: బీజేపీ కార్యదర్శి పోతాం శెట్టి వెంకటేశ్వరరావు పటేల్

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ ఎన్నికల సంఘం చేపట్టబోయే స్పెషల్ లో ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) డ్రైవ్‌లో భాగంగా నాగారం డివిజన్ పరిధిలోని కొందరు ఓటర్స్ ని కలవడం జరిగింది స్థానిక ప్రజలతో మాట్లాడుతూ, కొన్ని చోట్ల అనర్హులు, తెలియని వ్యక్తుల పేర్లు ఇంటి అడ్రస్‌లపై నమోదవుతున్నాయని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు ప్రతి పౌరుడు తమ ఇంటి అడ్రస్‌పై నమోదైన ఓటర్ల వివరాలను వెరిఫై చేసుకోవాలి. తమ కుటుంబంలో నివసించని వారి పేర్లు ఉంటే వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. ఓటర్ లిస్టులు ఖచ్చితంగా ఉంటేనే ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పోతాం శెట్టి వెంకటేశ్వరరావు పటేల్ అన్నారు. ఈ నెలలో జరగనున్న ఎస్ ఐ ఆర్ డ్రైవ్‌లో భాగంగా ఎన్నికల అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను వెరిఫై చేస్తారని, ఆ సమయంలో ప్రజలు తమ కుటుంబ సభ్యుల సరైన సమాచారాన్ని అందించి సహకరించాలని ఆయన కోరారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు చెక్ చేసుకోవడం మీ ఇంటి అడ్రస్‌పై నమోదైన ఓటర్ల పేర్లను పరిశీలించండి అనర్హులు లేదా తెలియని వ్యక్తుల పేర్లు ఉంటే ఎన్నికల



అధికారులకు ఫిర్యాదు చేయండి డోర్-టు-డోర్ వెరిఫికేషన్‌లో అధికారులకు పూర్తిగా సహకరించండి ఖచ్చితమైన ఓటర్ లిస్టులు పారదర్శక ఎన్నికలకు పునాది నాగారం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలు ఈ రివిజన్ ప్రక్రియలో పాల్గొని, ఓటర్ జాబితాలోని తప్పులను సరిదిద్ది, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పోతాం శెట్టి వెంకటేశ్వరరావు పటేల్ విజ్ఞప్తి చేశారు.

# బల్క్ వేస్ట్ జనరేటర్ల నమోదు.. ఘణ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం..






**వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026 ప్రకారం బల్క్ వేస్ట్ జనరేటర్ల నమోదు కార్యక్రమం గురువారం కాప్రా సర్కిల్ ఏరియాలోని శ్రీనివాస్ నగర్ రాధిక మెయిన్ రోడ్ లో గల మెహఫిల్ హోటల్ యందు సంబంధిత యజమాని సమక్షంలో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఘన వ్యర్థాలను 100 కేజీల పైన జనరేట్ చేసే కేటగిరి, నీటి వాడకం 40 వేల లీటర్ల కంటే ఎక్కువ వాడకం ఉన్న కేటగిరి, వ్యాపార విస్తీర్ణం 20 వేల ఫీట్ ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న కేటగిరి తెలుపుతూ, మెయిల్ అడ్రస్, లాంగిట్యూడ్ లాటిట్యూడ్ మొదలగు వివరాలతో ఈ పోర్టల్ లో యజమాని నమోదు చేయవలసిన అవసరం ఉంది, ఇందువలన నగరంలో ఉన్న బల్క్ వేస్ట్ జనరేటర్ల యొక్క సంఖ్య వివరాలు ఒకే పోర్టల్ లో ఏర్పాటు చేయడం వల్ల ఘన వ్యర్థాల నిర్వహణ సక్రమంగా మరియు సులభం చేయుట దీని ఉద్దేశం అని ఇందుకు బల్క్ వేస్ట్ జనరేట్ చేసే వ్యాపార యజమానులు అందరు కూడా సహకరించవలసిందిగా అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీంద్ర సాగర్, డి.ఈ., సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, జవాన్ రామకృష్ణ,ఎస్. ఎఫ్ ఏ లు మంజుల శిరీష, రామ్ కి సంస్థ నిర్వాహకులు క్లస్టర్ ఇంచార్జ్ వేణు, ఉప్పల్ జోనల్ ఇంచార్జ్ కృష్ణ, సర్కిల్ ఇంచార్జ్ నవీన్ కుమార్ రెడ్డి, ఉప్పల్ జోన్ బల్క్ వేస్ట్ కలెక్షన్ హెడ్ శ్రీకాంత్ రెడ్డి, ఐలయ్య, సూపర్వైజర్ శృతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గా రెండూ సంవత్సరాలు పూర్తి చేసున్న సందర్భంగా అయనను మర్యాద పూర్వంగా కలిసిన ఏడవ వార్డ్ నాయకులు



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /.**గౌరవనీయులైన గణేష్ గారికి హృదయపూర్వక అభినందనలు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ శాసనసభ్యులుగా రెండు సంవత్సరాల విజయవంతమైన ప్రజాసేవను పూర్తి చేసుకున్న గౌరవనీయులైన శ్రీ గణేష్ గారికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు గత రెండు సంవత్సరాలుగా ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని, వెంటనే స్పందిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, ప్రతి వర్గం ప్రజల విశ్వాసాన్ని పొందారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తున్న శ్రీ గణేష్ నాయకత్వంలో కంటోన్మెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాము.ఇలాగే మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# తెలంగాణ రైజింగ్--2047 విజన్ భేష్



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** తెలంగాణ రాష్ట్రానికి , జర్మనీలోని ప్రతిష్టాత్మక తురింగియా రాష్ట్రానికి మధ్య టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, స్టార్టప్‌ల రంగాలలో ఒక కీలకమైన అవగాహన ఒప్పందం కుదిరింది. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో తురింగియా సీఎం మారియో వోయిట్ నేతృత్వంలోని జర్మన్ ప్రతినిధుల బృందం ప్రత్యేకంగా సమావేశమై, ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేసింది. భారత-జర్మనీ దేశాల మధ్య ఉన్న దౌత్య, ఆర్థిక సంబంధాల్లో తెలంగాణకు ఒక ప్రత్యేక స్థానం ఉందని తురింగియా సీఎం మారియో వోయిట్ ఈ సందర్భంగా కొనియాడారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'తెలంగాణ రైజింగ్--2047' విజన్‌పై జర్మనీ ప్రతినిధులు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ అనుసరిస్తున్న నూతన అభివృద్ధి నమూనాకు అంతర్జాతీయంగా దక్కిన గుర్తింపుగా దీనిని అభివర్ణించవచ్చు. తెలంగాణ యువత ప్రపంచవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుతోందని, ఇప్పటికే అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో మన యువత కీలక పాత్ర పోషిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు జర్మనీతో కుదిరిన ఈ సరికొత్త ఒప్పందం ద్వారా రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని బలమైన పునాదులు పడనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం తెలంగాణ యువతకు జర్మనీలో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఒక కీలక మైలురాయి కానుంది.జర్మనీ మార్కెట్ అవసరాలు, అక్కడి పరిశ్రమల డిమాండ్‌కు అనుగుణంగా తెలంగాణ యువతకు ఇక్కడే ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగా, రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటవుతున్న 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి తురింగియా రాష్ట్రం పూర్తి సాంకేతిక సహకారం అందించనుంది. అలాగే, రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో (ఏటీసీఎ) బోధనా పద్ధతులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చేందుకు జర్మనీ మద్దతు లభించనుంది. దీనికి అదనంగా, హైదరాబాద్‌లో జర్మన్ భాషా శిక్షణను మరింత విస్తరించాలని ఈ సమావేశంలో ప్రతిపాదించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎంసీఓఎం) ద్వారా ఇప్పటికే రాష్ట్రంలో జర్మన్ భాషా శిక్షణ విజయవంతంగా కొనసాగుతోందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా వెల్లడించారు.




# రేవంత్ బావమరిది ₹15 కోట్ల స్కామ్

- చంచల్ గూడ జైలులో బాల్క సుమన్‌తో కేటీఆర్ ములాఖత్
- సింగరేణిలో స్కామ్ జరుగుతున్నా కేంద్రం ఏం చేస్తున్నదని నిలదీత
- బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేస్తే పోరాటం ఆపబోమని స్పష్టత

## డైవర్ట్ చేసేందుకే బాల్క సుమన్ అరెస్ట్

సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును లేనిది ఉన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్( ప్రశ్నించారు. వివాదస్పద వ్యాఖ్యాల కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ములాఖత్‌లో కలిశారు. కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి కూడా బాల్క సుమన్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు. జైల్లో ఉన్న సుమన్‌కు పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, తమ నేత హరీష్ రావు సింగరేణి కుంభకోణాన్ని వెలికితీశారని, ఆ విషయాన్ని డైవర్ట్ చేయడం కోసమే తమ పార్టీ నేత బాల్క సుమన్‌ను అరెస్ట్ చేశారన్నారు.. సింగరేణిలో రేవంత్ బావమరిది ₹15 వేల కోట్ల కుంభకోణం నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ నేతలను సీఎం రేవంత్ టార్గెట్ చేస్తున్నారన్నారు.. సింగరేణిలో ఇంత కుంభకోణం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గమ్మున ఎందుకు ఉన్నారని నిలదీశారు. బీజేపీ నాయకుల మౌనం వెనుక ఆంతర్యమేంటన్నారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాస్తానని పేర్కొన్నారు. బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టినంత మాత్రాన.. మా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోరాటం ఆపరని తెలిపారు. అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

### నిమ్రా కేఫ్‌లో కేటీఆర్..

చంచల్ గూడ జైలు నుంచి తిరిగివస్తూ కేటీఆర్, హైదరాబాద్ పాత నగరంలోని చార్మినార్ పక్కన ఉన్న నిమ్రా కేఫ్ అండ్ బేకరీని సందర్శించారు.. సంప్రదాయ ఇరానీ చాయ్, ఉస్మానియా బిస్కెట్లను ఆయన తీసుకున్నారు.. ఈ సందర్భంగా బేకరీ లోపల కేఫ్ యజమాని అస్లాం బిన్ అబూద్, సిబ్బందితో మాట్లాడారు. వారియోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చారిత్రాత్మక మినార్ల దగ్గర బయట స్థానిక నివాసితులతో కేటీఆర్ ఫోటోలు దిగారు.



# తెలంగాణ రైతులపై బీజేపీ వివక్ష

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** తెలంగాణ రైతులు దేశంలోనే అత్యధికంగా ధాన్యం ఉత్పత్తి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం రాష్ట్ర రైతుల పట్ల వివక్ష చూపుతూ ధాన్యం సేకరణ లక్ష్యాలను కుదించడం దురదృష్టకరమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలనే సంకల్పంతో ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుంటే, కేంద్రం మాత్రం రైతులను నిరాశపరుస్తోందని తెలిపారు. 2025-26 యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు 67.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.12,375 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి చెప్పారు. దీంతో 10 లక్షల మందికి పైగా రైతులు లబ్ధి పొందారని గుర్తు చేశారు. అకాల వర్షాలతో తడిసిన 10,215 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా రైతులు నష్టపోకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే చివరి గింజ వరకు కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదని పేర్కొన్నారు. యాసంగిలో తెలంగాణలో 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే , కేంద్రం కేవలం 52 లక్షల టన్నులు, అంటే 37 శాతానికి పరిమితం చేసిందని తెలిపారు. మరోవైపు పంజాబ్‌కు 86 శాతం, ఛత్తీస్‌గఢ్‌కు 67 శాతం, హర్యానాకు 65 శాతం, ఒడిశాకు 52 శాతం సేకరణ లక్ష్యాలు కేటాయించిన కేంద్రం, తెలంగాణకు మాత్రం కేవలం 37 శాతం మాత్రమే కేటాయించడం పట్ల బీజేపీ చేస్తున్న వివక్షను ప్రశ్నించారు.గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో ధాన్యం కొనుగోళ్లకు రూ.1.35 లక్షల కోట్లు ఖర్చు చేయగా, ప్రజా ప్రభుత్వం కేవలం రెండేండ్లల్లోనే రూ.84 వేల కోట్లను రైతుల కోసం ఖర్చు చేసి సగటున ఏడాదికి రూ.42 వేల కోట్లను రైతుల కోసం వెచ్చించడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు సంక్షేమ నిబద్ధతకు నిదర్శనమని వివరించారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుందని చెప్పారు. కొనుగోళ్ల బాధ్యత మొత్తం రాష్ట్రాలపై వేసి భారం మోపుతోందన్నారు.మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ.2,400 చెల్లిస్తూ ఇప్పటికే రూ.1172 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామననీ , జొన్నలను క్వింటాల్‌కు రూ.3699 చొప్పున కొనుగోలు చేసి రూ.350 కోట్లను రైతులకు చెల్లిస్తే ఇందులో కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం సరకాదన్నారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ధాన్యం సీలింగ్‌ను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్రంలో పండిన ధాన్యంలో కనీసం 70 శాతం కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

**తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై కేంద్రం, రాష్ట్ర బీజేపీ నేతల నిర్లక్ష్యం**

ఉత్తర తెలంగాణ రైతుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదనీ, ప్రభుత్వంతో చర్చల కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు లేఖలు రాసినా స్పందన మంత్రి చెప్పారు . ఇటీవల గత నెల ఆరో తేదీన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మే 25న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కు లేఖలు రాసినా ఇప్పటివరకు స్పందించలేదనీ తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదనీ మంత్రి పొన్నం ప్రశ్నించారు. మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, తెలంగాణ బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎందుకు ఒత్తిడి తేవడం లేదన్నారు. తెలంగాణ రైతులకు రావాల్సిన నీటి హక్కుల విషయంలో బీజేపీ మౌనం వీడాలని సూచించారు. ఉత్తర తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు.

# పెరిగిన భూముల ధరలు

**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో సవరించిన భూముల మార్కెట్ విలువలు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూముల మార్కెట్ విలువల సవరణ ప్రక్రియను శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామని అన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం ఆధారంగా కొత్త విలువలను నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి




శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో భూముల విలువలను సవరించాలనీ, కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం మేరకు భూముల ధరలను సవరించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఆర్థిక నిపుణులు అరవింద్ సుబ్రమణ్యం ఇచ్చిన నివేదిక ప్రకారం ఉన్నతాధికారుల సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని విస్తృత స్థాయిలో అధ్యయనం నిర్వహించిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ప్రాంతాల వారీగా భూముల మార్కెట్ పరిస్థితులు, రిజిస్ట్రేషన్ల సంఖ్య, బహిరంగ మార్కెట్ ధరలు, ప్రభుత్వ విలువల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సమగ్రంగా పరిశీలించి శాస్త్రీయ పద్ధతిలో కొత్త విలువలను నిర్ణయించామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి సమగ్ర కసరత్తు లేకుండా, అశాస్త్రీయ పద్ధతుల్లో 2021-22లో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండు సార్లు భూముల ధరలను పెంచడంతో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలను ఆరు శాతం నుంచి 7.5 శాతానికి పెంచిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన సవరణలు క్షేత్రస్థాయి అధ్యయనం లేకుండా కేవలం శాతం గణనల ఆధారంగా, పట్టికల ప్రకారం చేపట్టడంతో కొన్ని ప్రాంతాల్లో మార్కెట్ విలువ కంటే చాలా తక్కువగా, మరికొన్ని ప్రాంతాల్లో అధికంగా విలువలున్నాయని పేర్కొన్నారు. వాస్తవ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ విలువలకు మధ్య భారీ అంతరం ఉండటం వల్ల భూ లావాదేవీలలో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వివరించారు. ఈ పరిస్థితులను సరిదిద్దేందుకు రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువల పునర్విమర్శ చేపట్టామని వెల్లడించారు. గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు స్థానిక పరిస్థితులను పరిశీలించి సవరించిన విలువలను రూపొందించి ఆమోదించాయని వివరించారు. ప్రాంతాల అభివృద్ధి సామర్థ్యం, వృద్ధి రేటు, ఇటీవల జరిగిన భూముల వేలాలు, మార్కెట్ పరిస్థితులు, డిమాండ్, కొత్త రహదారులు, వృద్ధి కారిడార్లు, ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్), రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కెట్ విలువలను నిర్ణయించామని తెలిపారు. ఫ్లాట్ల విషయంలో గతంలో కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయి మార్కెట్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ అంతస్తుల వారీగా అధిక రేట్లు నిర్ణయించడం వల్ల అసమానతలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. అలాంటి ప్రాంతాల్లో అన్ని అంతస్తులకు ఒకే రేటు వర్తింపజేస్తూ మార్కెట్ విలువలను హేతుబద్ధీకరించినట్టు వివరించారు. ఇప్పటికే అధిక మార్కెట్ విలువలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి పెంపు ప్రతిపాదించలేదని తెలిపారు. ప్రాంతాల అభివృద్ధి స్థాయిని బట్టి హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ), క్యూర్ పరిధి, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్లకు కనీస ప్రాథమిక రేట్లను కూడా నిర్ణయించామని వివరించారు.

## కాప్రా మున్సిపల్ కార్యాలయంలో డీసీ రవీందర్ సాగర్‌తో భేటీ..

–పెన్షన్ల సమస్యలపై చర్చించిన బొంతు శ్రీదేవి యాదవ్





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కాప్రా మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్ సాగర్ ని శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక లబ్ధిదారుల పెన్షన్లకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కొత్త పెన్షన్ల మంజూరు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్ల సకాలంలో పంపిణీపై డీసీ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన డీసీ రవీందర్ సాగర్ గారు, పెన్షన్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హత ఉన్న లబ్ధిదారుల జాబితాను పరిశీలించి త్వరితగతిన న్యాయం చేస్తామని తెలిపారు.కాప్రా సర్కిల్‌లో పెన్షన్ పొందుతున్న వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ/చేనేత కార్మికులు, వికలాంగులు అందరూ తప్పనిసరిగా లైవ్ అథెంటికేషన్ / ఫేస్ రికగ్నైజేషన్ చేయించుకోవాలి. గడువు: ఇంకా వారం రోజులు మాత్రమే మిగిలి ఉంది. గడువులోపు చేయించుకోకపోతే పెన్షన్ నిలిచిపోతుంది.ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తామని శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ సెక్షన్ అధికారులు జోమని,లావణ్య మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పెరా సాయి కిరణ్,సరఫరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 17 ఏళ్లుగా పూర్తి కాని ఘట్‌కేసర్ ఆర్ఓబీ.. గిన్నిస్ రికార్డ్స్‌లో నమోదు చేయాలంటూ ప్రజల వినతి!

- 6322 రోజులుగా కొనసాగుతున్న నిర్మాణ పనులు
- ప్రజల ఇబ్బందులపై గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌కు లేఖ పంపిన బీజేపీ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి జేపీసీ అధ్యక్షులు మారాం లక్ష్మారెడ్డి





**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఓ బి) పనులు దాదాపు 17 సంవత్సరాలు గడిచినా పూర్తి కాకపోవడంపై ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఘట్‌కేసర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణంలో జరిగిన అసాధారణ జాప్యాన్ని ప్రపంచ రికార్డుగా నమోదు చేయాలని కోరుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్, లండన్‌కు వినతిపత్రం పంపించారు.మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల తరఫున ఈ లేఖను సమర్పించారు. షామీర్‌పేట్––ఘట్‌కేసర్ ప్రధాన రహదారిపై, సికింద్రాబాద్––కాజీపేట్ రైల్వే మార్గంలోని ఎల్‌సీ నంబర్–15 స్థానంలో నిర్మిస్తున్న ఈ ఆర్‌ఓబీకి 2009 ఫిబ్రవరి 11న తెలంగాణ అప్పటి ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది.ప్రారంభంలో రూ.39 కోట్ల అంచనా వ్యయంతో 527.6 మీటర్ల పొడవుతో ఈ ప్రాజెక్టును చేపట్టగా, 17 సంవత్సరాలు 3 నెలలు 24 రోజులు గడిచినా పనులు పూర్తికాలేదని పేర్కొన్నారు. మొత్తం 6322 రోజులు, 207 నెలలకు పైగా నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ ఇంకా పలు పనులు పెండింగ్‌లో ఉండటం ప్రజల్లో ఆగ్రహానికి కారణమైందన్నారు.ఈ ఆలస్యంతో ఘట్‌కేసర్, షామీర్‌పేట్, హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్డు ప్రమాదాలు, సమయ నష్టం, ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న పొడవు గల బ్రిడ్జ్ నిర్మాణానికి ఇంత కాలం పట్టడం ప్రపంచంలోనే అరుదైన ఘటనగా పేర్కొంటూ, దీనిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదు చేయాలని కోరారు.అదేవిధంగా ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన జాప్యానికి బాధ్యులైన మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారికి అధికారులు, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత శాఖల బాధ్యతను కూడా గుర్తించి వారికి కూడా స్థానం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, ఘట్‌కేసర్ ప్రాంత ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏనుగు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాలని, వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, అనిల్ గౌడ్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సరలించాలి మండల ప్రత్యేక అధికారి వసంత కుమారి





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ పత్రిక కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 04** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలో గురువారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు గ్రామ అభివృద్ధి పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా మౌలిక వసతుల ప్రజా సమస్యల పరిష్కారం పై సమావేశంలో విస్తృతంగా చర్చించారు అడిషనల్ కలెక్టర్ పాండు మండల ప్రత్యేక అధికారి వసంత కుమారి గ్రామ సభకు హాజరై గ్రామస్తుల సమస్యలను నేరుగా తెలుసుకొని వారి అభిప్రాయాలను స్వీకరించారు ఈ సందర్భంగా వసంత కుమారి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు తడి చెత్త పొడి చెత్త ను వేరువేరుగా సేకరించడం ద్వారా గ్రామాలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచవచ్చని తెలిపారు గ్రామసభ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన వేదిక అని పేర్కొన్న



వసంత కుమారి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేస్తారని తెలిపారు ప్రజల భాగ్యస్వామ్యం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ గ్రామ సర్పంచ్ పార్కుల రామ్ రెడ్డి కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మా గౌడ్ రమేష్ పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్ అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు మహిళా సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తారకళాశాలలో దోస్త్ ద్వారా డిగ్రీలో ప్రవేశాలకు చివరి అవకాశం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్త్ ద్వారా డిగ్రీ లోని వివిధ కోర్సులలో అడ్మిషన్లు పొందుటకు దోస్తు మూడవ దశ అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఇది చివరి అవకాశం అని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు.తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో డిగ్రీలో అడ్మిషన్లకై దోస్త్ ద్వారా రెండవ దశలో సీట్లు వచ్చినవారు తమ సీటును రిజర్వేషన్ చేసుకొనుటకు ఆన్లైన్ సెంటర్ల ద్వారా గాని, మీసేవ ద్వారా గాని రేపటి లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకో వాలని, లేనిచో వారి సీటు రద్దవుతుందని తెలిపినారు. తారా కళాశాల తెలంగాణలోని ఉన్నతమైన పది కళాశాలలో ఒకటని, ఈ కళాశాలలో బి.ఏ; బి.ఎస్సి. లైఫ్ సైన్సెస్; బి.ఎస్సి. ఫిజికల్ సైన్సెస్; బి.సి.ఏ.; బి.బి.ఏ.; బీ.కాం, కంప్యూటర్స్ వంటి కోర్సులతోపాటు ఉపాధిని కల్పించే బీకాం (బి.ఎఫ్.ఎస్.ఐ); బీ.కాం. (హెచ్.ఆర్); బి.బి.ఏ. (రిటైలింగ్) మరియు బి.ఫార్మసీ. కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈ కోర్సులను బోధించడానికి అత్యధిక అను భవము కలిగిన అధ్యాపక బృందం అందుబాటులో ఉందని తెలిపినారు. ఈ కళాశాలలో అడ్మిషన్ పొందిన వారికి ఎన్సిసి, ఎన్.ఎస్.ఎస్., క్రీడల వంటి సదుపాయాలతో పాటు విద్యార్థులు రాష్ట్ర ,జాతీయ స్థాయి శిబిరాలలో పాల్గొనుటకు అవకాశం ఉందని తెలిపినారు. కళాశాలలో సైన్స్ విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు కలిగిన లాబరేటరీ సదుపాయాలు ఉన్నాయని, కంప్యూటర్ విద్యార్థులకు పూర్తి సదుపాయాలతో కంప్యూటర్ ల్యాబ్లు ఉన్నాయని, విద్యార్థులకు జిమ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. వీటన్నింటితో పాటు అన్ని కోర్సులకు సంబంధించిన పుస్తకాలు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో అతిపెద్ద లైబ్రరీ సదుపాయం బాటులో ఉందని, వీటన్నింటితో పాటు ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ సదుపాయం ఉందని, మరియు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రభుత్వ పాఠశాల, మరియు కళాశాలలో చదివిన అమ్మాయిలకు అజిత్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సంవత్సరానికి 30 వేల స్కాలర్షిప్ సదుపాయాన్ని అందిస్తున్నదని, అదే విధంగా అమ్మాయిలకు సంవత్సరానికి ?10,000 వరకు మలబార్ గోల్డ్ స్కాలర్షిప్ సదుపాయం అందుబాటులో ఉందని తెలిపినారు.కావున దోస్తు ద్వారా మూడవ దశ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 15వ తారీకు వరకు ఉందని, డిగ్రీ చదివే విద్యార్థులు తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి అడ్మిషన్ పొందాలని తెలిపినారు. దోస్తు ద్వారా డిగ్రీలో అడ్మిషన్ పొందడానికి ఇదే చివరి అవకాశం అని, విద్యార్థులు దీనిని గమనించి తారా కళాశాలలో మూడవ దశ అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపినారు.తారా కళాశాల సంగారెడ్డి జిల్లాలోని ఐడి కళాశాలని, ఈ కళాశాలకు జాతీయస్థాయి న్యాప్ ఏ ప్లస్ గ్రేడ్ లభించిందని అత్యున్నతమైన విలువలు కలిగిన, అనుభవము కలిగిన అధ్యాపక బృందం కలిగినటువంటి ఈ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ పొందాలని తెలిపినారు. దోస్తు ద్వారా మూడవ దశ అడ్మిషన్లు ఈనెల 15వ తేదీ చివరి అవకాశం అని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే అభ్యర్థులు నేరుగా కళాశాలను సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కోరిన మందుముల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీలలో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. సీఎం రేవంత్ రెడ్డి,జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో వివిధ కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులు, వాటికి అనుమతితో పాటు కేటాయించాల్సిన నిధులకు సంబంధించిన వివరాలను అందజేశారు.

ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్ లో అభివృద్ధి పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చేపట్టడంతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. అనేక ప్రాంతాల్లో సరైన రహదారులు, తాగునీరు, వర్షపు నీటి కాలువలు మరియు కమ్యూనిటీ హాల్స్ లేవన్నారు. రహదారులు చాలా కాలంగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఉన్నప్పటికీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి కమ్యూనిటీ హాల్స్ లేవన్నారు. వీటికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరారు.

**కాప్రా సర్కిల్ లోని పనుల వివరాలు కాప్రా డివిజన్**

1. కృష్ణా నగర్, సింధూర్ కాలనీ, శ్రీ శివ సాయి నగర్ ఢ లక్ష్మీ నగర్ ఇంటర్నల్ లేన్లలో, సాకేట్ కాలనీ రోడ్ నెం.10, లేన్ నెం.16, లేన్ నెం.17లో సి సి రోడ్లు





2. హనుమాన్‌పూర్ కాలనీ ఇంటర్నల్ లేన్ల నుండి సి సి రోడ్లు
3. నిర్మలా నగర్‌లో యునైటెడ్ చర్చి నుండి కి డి ఎం ఏ కాంపౌండ్ వాల్ వరకు బి టీ రోడ్లు
4. గెలీలియో నగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం
5. ఎ.ఎస్.రావు నగర్ డివిజన్ -- కమ్యూనిటీ హాల్ లేన్, భవానీ నగర్, మహేష్ నగర్ మరియు సౌత్ కమలా నగర్ రోడ్ నెం.1,2 ఢ 3లోసి సి రోడ్లు
6. లిజి ఆర్ రెడ్డి నగర్, పోచారమ టెంపుల్, శ్రీరంగార్ కాలనీ మరియు న్యూ శ్రీనివాస్ నగర్‌లోలిసి సి రోడ్లు
7. పంచవటి కాలనీలో స్ట్రామ్ వాటర్ డ్రైన్

**2 హెచ్ బి కాలనీ డివిజన్**

1. లిరాజీవ్ నగర్‌లోలిఇంటినంబరు.3-5-24/70 వద్ద మరియు ఇంటర్నల్ లేన్లలో సి సి రోడ్లు
2. అశోక్ నగర్‌లో మసీదు వద్ద మరియు ఇంటర్నల్ లేన్లలో సి సి రోడ్లు
3. మంగాపురం కాలనీలో హెచ్ సీ వైభవ్ నిలయం వద్ద మరియు ఇంటర్నల్ లేన్లలో సి సి రోడ్లు

**3 మల్లాపూర్ డివిజన్**

1. చాణక్యపురి, బాబా నగర్, మల్లికార్జున నగర్ మరియు దత్తాత్రేయ నగర్‌లో సి సి రోడ్లు
2. SV నగర్, భవానీ నగర్‌లో సి సి రోడ్లు
3. చాణక్యపురి మరియు దత్తాత్రేయ నగర్‌లో పార్కుల అభివృద్ధి
4. పితల్ బస్తీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం
5. గ్రీన్‌హిల్స్ కాలనీలో నాలాపై స్లాబ్ వేసి కవర్ చేయడం

**4 నాచారం డివిజన్**

1. లిరాంరెడ్డి నగర్, హనుమాన్ నగర్‌లోలిసి సి రోడ్లు
2. సంస్కృతి హిల్స్ కాలనీలో కమ్యూనిటీ హాల్
3. లిభైకా సమాజం నుండి వార్డు ఆఫీస్ మరియు కల్లు కాంపౌండ్ రోడ్ వరకులిసి సి రోడ్లు
4. షాన్లీ గార్డెన్ నుండి ఇందిరా నగర్ ఢ ఇండస్ట్రియల్ లిమిట్స్ నుండి అన్నపూర్ణ కాలనీ కమ్యూనిటీ హాల్ వరకు సి సి రోడ్లు
5. సాయి బాబా టెంపుల్ నుండి శివ నర్సింగ్ హోమ్ వరకు సి సి రోడ్లు
6. రాఘవేంద్ర నగర్‌లో జాన్సన్ గ్రామర్ స్కూల్ మెయిన్ గేట్ ఇంటర్నల్ లేన్లలో సి సి రోడ్లు
7. (హెచ్ ఎం టి)నగర్‌లో స్ట్రీట్ నెం.2, స్ట్రీట్ నెం.3, స్ట్రీట్ నెం.11 ఇంటర్నల్ లేన్లలో సి సి రోడ్లు

ఈ కార్యక్రమం లో కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,అంజి రెడ్డి , హెచ్ ఆర్ మోహన్,కాప్రా సాయి గౌడ్,విఠల్ నాయక్,ఉపేందర్ రెడ్డి,మహేష్ యాదవ్ ,నూతులకంటి రాజు పాల్గొన్నారు.

# మన పరిసరాలు మనమే పరి శుభ్రంగా ఉంచుకోవాలి,పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలి సర్పంచ్ సునీత



**చౌటకూర్ // వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జూన్ 04** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని కొల్పోల్ గ్రామంలో గురువారం సర్పంచ్ సునీత ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభలో సర్పంచ్ సునీత తడి పొడి చెత్త సేకరణ, గ్రామ భద్రత సీసీ కెమెరాల ప్రాధాన్యత పైన చర్చించారు పారిశుధ్య కార్మికులను గౌరవించాలని ఎవరి పరిసరాలు వారు పరిశుభ్రంగా ఉంచుకొని గ్రామస్తులను కోరారు లిసర్పంచ్ సునీత మాట్లాడుతూ డ్రైనేజీల లో కాలి బాటిల్, గ్లాస్ బాటిల్, బహిరంగ ప్రదేశాలలో చెత్త పారపోయోదని చెత్త సేకరణకు వచ్చే ట్రాక్టర్ వచ్చే సమయంలోనే తడి పొడి చెత్త వేరువేరుగా చేసి వేయాలన్నారు బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసినచో 500 జరిమానా విధిస్తామని తెలిపారు పారిశుధ్య కార్మికులకు తక్షణం జీవిత బీమా ఏర్పాటు :- చేస్తున్నట్లు ఉప సర్పంచ్ ప్రవీణ్ అప్పాలితెలిపారు పారిశుద్ధ కార్మికులకు నిత్యావసర వస్తువులు అందజేసిన కాసల స్వప్న, బోయినీ మీనా ఈ గ్రామ సభలో ప్రధాన కూడలిలో 15 సీసీ కెమెరాలు ఏర్పాట్లు:- చేస్తున్నట్లు మన్నే అరుణ్ కుమార్ తెలిపారు పిల్లలకి వత్తిడి లేని , తల్లి తండ్రులకి ఆర్థిక భారం లేని విద్య కోసం , ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, హై స్కూల్ లో పిల్లలని చేర్పిస్తామని జిల్లా మమత అన్నారు గతంలో చేసిన మద్యపాన నిషేధం గట్టిగా అమలు చేయాలి, జరిమానాలు విధించాలని గ్రామస్తులు తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగ సాయి, వార్డు సభ్యులు . ప్రభు,మమత మల్లేశం, ధనంపల్లి శ్రీను,





మన్నే అనసూయ, గ్రామ ప్రజలు బసవన్న గారి వెంకట్ రెడ్డి , చందాపురం రమేష్ , పుట్టి మోహన్, మన్నే సత్యం, దేవ దాస్, మన్నే అనిల్, జగంపెట్ శంకర్, కడియాల సంగమేశ్వర్ , ధనంపల్లి విష్ణు, మరియు ప్రైమరీ హెల్త్ సెంటర్, అంగన్వాడీ టీచర్స్ గ్రామస్తులు తదితరులు సపాల్గొన్నారు

# శ్రీ మైనంపల్లి హనుమంతరావు అన్న నాయకత్వంలో కౌకూర్‌లో నాలా డీసిల్టింగ్ పనులు ప్రారంభం డిమెల్ల మల్లికార్జున్



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కౌకూర్ /.** నిరంతర కృషి ఫలితం ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే శ్రీ మైనంపల్లి హనుమంతరావు అన్న గారి నాయకత్వంలో, మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ నిరంతర కృషి ఫలితంగా కౌకూర్‌లోని హరిజన్ బస్తీ, ఇందిరా కాలనీ, సంజయ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో వర్షాకాలానికి ముందే ఓపెన్ నాలా డీసిల్టింగ్ పనులు ప్రారంభమయ్యాయి.గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతాల ప్రజలతో పాటు విల్లా ఆర్కిడ్స్, జనప్రియ ఆర్కేడియా నివాసితులు డ్రైనేజీ సమస్యలు, మురుగునీటి నిల్వలు, దుర్వాసన వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తుడిమెల్ల మల్లికార్జున్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజల తరఫున నిరంతరం కృషి చేయడంతో యాప్రాల్ డివిజన్ ఇంజనీరింగ్ అధికారులు నాలా శుభ్రపరిచే పనులను చేపట్టారు.ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీ మైనంపల్లి హనుమంతరావు అన్న గారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలోనే కౌకూర్ ప్రాంతంలోని పలు అభివృద్ధి పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయి.ప్రస్తుతం చేపట్టిన నాలా డీసిల్టింగ్ పనుల ద్వారా వర్షాకాలంలో నీటి నిల్వలు, వరద ముప్పు తగ్గడంతో పాటు మురుగునీటి ప్రవాహం మెరుగుపడనుంది. సమస్యకు శాశ్వత పరిష్కారంగా బాక్స్ డ్రెయిన్ లేదా ఆర్‌సీసీ పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపట్టాలని తుడిమెల్ల మల్లికార్జున్ అధికారులను కోరారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే స్పందించిన యాప్రాల్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగం డీఈ పద్మలత గారు, ఏఈ సత్యలక్ష్మి గారు, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గారు మరియు సంబంధిత సిబ్బందికి తుడిమెల్ల మల్లికార్జున్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పనులను పర్యవేక్షించడంలో యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివరాజ్ గారు, సయ్యద్ అస్లాం గారు, కౌశల్ యాదవ్ గారు, రాజ్ కుమార్ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, “శ్రీ మైనంపల్లి హనుమంతరావు అన్న గారి స్ఫూర్తి, మార్గదర్శకత్వంతో ప్రజల సమస్యలను పరిష్కరించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. ప్రజా సంక్షేమం మరియు మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం మా కృషి నిరంతరం కొనసాగుతుంది” అని తెలిపారు.



# వేసవికి.. బై బై!

- కేరళను తాకిన నైరుతి
- గత రాత్రి నుంచి కేరళం, తమిళనాడులో వానలు
- నేటి నుంచి తెలంగాణలో తొలకరి జల్లులు
- వరుసగా మూడు రోజుల పాటు వానలుంటాయి
- ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణం
- ఉత్తరాంధ్ర, ఉభయగోదావరిలో వర్షా లు
- మిగిలిన ప్రాంతాల్లో రెండు రోజులపాటు వేడిగాలులు


## వర్ష రుతువు వచ్చేసింది

హైదరాబాద్

నైరుతి రుతుపవనాలు కేరళంను తాకాయి. దీని ప్రభావంతో కర్నాటక, తమిళనాడులోని పలు ప్రాంతాల్లోగతరాత్రినుంచి మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఏపీలో కూడా గురువారం నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పేర్కొంది. నైరుతి రుతుపవనాలు కేరళంను తాకడంతో రుతుపవనాల వేగం, తీవ్రత కారణంగా పొరుగు రాష్ట్రాల్లో ఒకటైన తెలంగాణలోనూ భారీ మేఘాలు కమ్ముకుంటున్నాయి. దీంతో గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు.. ప్రస్తుతం అరేబియా సముద్రం, లక్షద్వీప్, బంగాళాఖాతం అంతటా ఈ రుతుపవనాలు వేగంగా విస్తరిస్తున్నాయని వాతావరణ అధికారులు వెల్లడించారు.

### ఈ జిల్లాల్లో వానలుంటాయ్..

ఇవాళ ఉమ్మండి నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ వర్షాలు రెండు రోజులు నిరంతరాయంగా కొనసాగే అవకాశం ఉందని అంచనా వేసింది. వర్షం పడే సమయంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు రాష్ట్రంలో ఎండల తీవ్రత కూడా ఉంటుందని, పలు జిల్లాల్లో 42డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. కాగా, బుధవారం పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఈ క్రమంలో గురువారం కూడా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులు వద్ద ఉండొద్దని, సురక్షిత ప్రాంతానికివెళ్లాలనిఅధికారులు హెచ్చరించారు.



### ఏపీలో విభిన్న వాతావరణం..

ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. కొన్ని జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. అయితే, తాజాగా.. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కీలక విషయాలను వెల్లడించింది. ఇవాళ ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాష్ట్రంలో ఇవాళ ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ద్రోణి ప్రభావంతో పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడుతాయని, మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 46 మండలాల్లో తీవ్ర ఉరుములతో కూడిన వర్షాలు పడుతాయని, 79 మండలాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపారు. పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. వర్షాలు పడే సమయంలో, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, హోర్డింగుల వద్ద ఉండొద్దని సూచించారు.

### ఉష్ణతాపం కూడా....

ఏపీలో వర్షాలతోపాటు పలు జిల్లాల్లో ఎండల తీవ్రత కూడా ఎక్కువగానే ఉంటుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఏలూరు, పోలవరం, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిచోట్ల 43 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, పలు మండలాల్లో తీవ్ర వడగాల్పులు, మరికొన్ని మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.



# స్థానికులకే ఉద్యోగ అవకాశాలు

- రాష్ట్రపతి ఉత్తర్వులు తెచ్చిన నాయకుడు కేసీఆర్
- చైతన్యపురిలో నిరుద్యోగుల నయవంచన సభ
- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



గ్రేటర్ హైదరాబాద్ **వాస్తవ తెలంగాణ** తెలంగాణ రాష్ట్రంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పోరాటం సాగించడంతో పాటు, అందుకోసం రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. చైతన్యపురిలో గురువారం నిర్వహించిన నిరుద్యోగుల నయవంచన సభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్ నాయకత్వంలో నాటి తెలంగాణ ప్రభుత్వంలో లక్ష 60 వేల ఉద్యోగాలను ఇచ్చామని, 40వేల ఉద్యోగాలు ప్రాసెస్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఆ మిగిలిన ఉద్యోగాల నియామక పత్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. కాయకష్టం చేసి తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశతో నిరుద్యోగుల తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నార ని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడిన తలసాని, ఈ విషయం రాహుల్‌గాంధీకి సిగ్గుగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు.

రాహుల్ గాంధీకి దమ్ముంటే అశోక్ నగర్ చౌరస్తాకు రావాలని సవాల్ విసిరిన తలసాని, 4వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని, స్కూటీలు ఇస్తామన్నారని, ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచినా ఇంత వరకు ఏ ఒక్కరికీ ఇచ్చింది లేదని ఎద్దేవా చేశారు. మూసీ అభివృద్ధి పేరుతో పేదల ఇళ్లను కూలుస్తున్నారని, హైడ్రా కూల్చివేతలతో ముఖ్యమంత్రిని మహిళలు అనేక తిట్లు తిడుతున్నారని, తనలాంటి వాడైతే ఆ తిట్లకు ఆత్మహత్య చేసుకుంటారని తెలిపారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీకట్టుబడిఉందని, ఆగస్ట్ లో సరూర్ నగర్ ప్రాంతంలో లక్షలాది మంది నిరుద్యోగులతో భారీ ఎత్తున సభ నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి పదవి ఎంతో అత్యున్నతమైనదని, ఆ పదవి గౌరవాన్ని దిగజార్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తీసుకొస్తే, రాజకీయాలు చేయకుండా తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఆ పథకాన్ని కొనసాగించారని తలసాని గుర్తు చేశారు.

### కాంగ్రెస్ పార్టీ చరిత్ర దొంగల చరిత్ర

కాంగ్రెస్ పార్టీ చరిత్ర దొంగల చరిత్ర అని తలసాని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు మంత్రుల పదవులు వచ్చాయే తప్ప, నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు రాలేదన్న ఆవేదనతో దయచేసి బలి దానాలకు పాల్పడొద్దని యువతకు, నిరుద్యోగులకు ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో పోరాడతామని ఆయన భరోసానిచ్చారు. బలి దానాలకు పాల్పడటం ద్వారా తల్లిదండ్రులకు కడుపుకోత రానియొద్దని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచే వరకు మీ వెంటే ఉంటామని నిరుద్యోగులకు భరోసానిచ్చిన ఆయన, తెలంగాణ రాష్ట్రం కోసం సాగించిన ఉద్యమంలో కేసీఆర్ అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వమని కాంగ్రెస్‌ను విమర్శించారు. కనీసం తెలంగాణలో రైతులు పండించిన ధాన్యం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయలేకపోతుందని, 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వంలో అనేక అద్భుతాలు జరిగాయని గుర్తు చేశారు. రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అడిగితే అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కేసులకు భయపడే వారెవరూ లేరని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగించిన పోరాట స్ఫూర్తితో పోరాటం కొనసాగిద్దామని, నిరుద్యోగుల సభతో కాంగ్రెస్ పాలనకు చరమ గీతం పాడుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలు, అబద్ధాలని, ఉద్యోగం రాకుంటే రూ.10 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామన్నారని, నేటి వరకు ఒక్కరికీ కూడా ఇవ్వలేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మొబైల్ ఫోన్ దొంగల ఆటకట్టు...!

### చోరీకి గురైన 330 సెల్ ఫోన్ల రికవరీ..!

- వీటి విలువ రూ. 66 లక్షల పై మాటే...!
- బాధితుల చేతికి ఫోన్లు అందజేసిన ఆదిలాబాద్ ఎస్పీ..!




**వాస్తవ తెలంగాణ** ఆదిలాబాద్ జిల్లాలో సెల్ ఫోన్లు కోల్పోయి, పలు సందర్భాల్లో చోరీలకు గురైన పారి మొత్తంలో మొబైల్ ఫోన్లను ఆదిలాబాద్ జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ చోరీలపై రోజురోజుకు వెల్లు వెత్తుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఎస్పీ అఖిల్ మహాజన్ స్పెషల్ టాస్క్ టీంలను ఏర్పాటు చేసి గురువారం ఏక మొత్తంలో 330 ఫోన్లు రికవరీ చేసి బాధితులందరికీ అందజేశారు. వీటి విలువ రూ. 33 లక్షలు ఉంటుందని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా మహారాష్ట్ర సరిహద్దులో ఉండడం చోరీకి పాల్పడిన నిందితులు తప్పించుకొని రాష్ట్రాలకు వెళ్లగా స్పెషల్ డ్రైవ్ తో నిందితుల ఆటకట్టించి రికవరీ చేశామన్నారు. విలువైన సెల్ఫోన్లను తస్కరించడమే గాక, వాటి డాటాను కూడా నిందితులు సేకరించి ఆన్లైన్ మోసాలకు కూడా పాల్పడిన ఉదంతాలు ఉన్నాయన్నారు. స్పెషల్ టాస్క్ బృందాలతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఉత్తరాది రాష్ట్రాల నుండి భారీ మొత్తంలో ఫోన్లో రికవరీ చేశామన్నారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఏడాదికాలంలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో ఆదిలాబాద్ జిల్లాలో 1500 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించామని ఎస్పీ తెలిపారు. నిందితులపై చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్పీ తెలిపారు. అజాగ్రత్తతో ఫోన్లు కోల్పోయేవారు, దొంగతనాలకు గురైన బాధితులు వెంటనే పోలీస్ స్టేషనులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్, బస్టాండ్, ఆదిలాబాద్, రిమ్స్, రైతు బజార్ ప్రాంతాల్లో ఎక్కువగా మొబైల్ ఫోన్లు చోరికి గురైతున్నాయని ఎస్పీ వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా బాధితులు ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి .గోపి కృష్ణ, ఎం. ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్, నవనీత్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో జెండా పండుగ'ను విజయవంతం చేయాలి: టీఆర్ఎస్ నాయకుల పిలుపు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేయనున్నకల్వకుంట్ల కవిత7వ తేదీ ఉదయం 11 గంటలకు పిఎస్ఆర్ గార్డెన్ నుండి భారీ ర్యాలీజెండా పండుగ ఇంచార్జ్ కులాబ్ గుర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే 'జెండా పండుగ'ను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాల్లో భాగంగా పార్టీ సిద్ధాంతాలు ఆశయాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున తరలివస్తున్నట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, 'పాంచజన్యంసిద్ధాంతంతో పార్టీ ప్రజల్లోకి దూసుకుపోతోందని నాయకులు స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో యువత భాగస్వామ్యంతో పార్టీ మరింత పుంజుకుంటోందని ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ తల్లి విగ్రహానికి కవిత పూలమాలలు జెండా పండుగ ఉత్సవాల్లో భాగంగా టీఆర్ఎస్ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత జిల్లా కేంద్రానికి విచ్చేసి, అక్కడ ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించనున్నారు. ఉదయం 11 గంటలకు భారీ ర్యాలీఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను జెండా పండుగ ఇంచార్జ్ కులాబ్ గుర్ దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఏడవ తేదీ రోజు ఉదయం 11:00 గంటలకు స్థానిక పిఎస్ఆర్ పి ఎస్ ఆర్ గార్డెన్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమవుతుంది. ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగుతూ తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకుంటుంది. ఈ జెండా పండుగ ఉత్సవాల నిర్వహణకు గానూ జిల్లా ఇంచార్జులుగా ఎం. బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.ఈ సన్నాహక సమావేశంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్, పార్టీ ప్రముఖులు కృష్ణమోహన్, నవీన్, కృష్ణ రెడ్డి, సుధాకర్, నితిన్ కుమార్, సాయికాంత్ లతో పాటు కేడీఆర్ కే డి ఆర్ యువసేన అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొని, కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

